RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 134 పేజీలు - 08 శనివారం 11 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల
# బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొలి అక్షరం/ఖమ్మం,ఏప్రిల్ 10:** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మిగతా2లో...




## రాజ్యసభ సభ్యుడిగా
# నితీశ్ ప్రమాణం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 10:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ మిగతా2లో...

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న
# భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



**తొలి అక్షరం/విశాఖపట్నం,ఏప్రిల్ 10:** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా మిగతా2లో...



# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా: మండిపడ్డ మంత్రి సీతక్క

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 10 :** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్


- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్దికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్‌నూ రేవంత్ నివేదిక సమర్పణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో మిగతా2లో...

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు


- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 10:** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ. 8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని మిగతా2లో...

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా
# ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో..?
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా..?
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మిడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మిగతా2లో...

## రాష్ట్రపతి, ప్రధానులతో
# గవర్నర్ భేటీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 10:** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను మిగతా2లో...

## అన్నా.. నన్ను దేవుడే
# పంపిండు...

## మీతో కలిసి పని చేయమని చెప్పిండు

- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్



**తొలి అక్షరం/గజ్వేల్,ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శు క్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మిగతా2లో...




# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 10:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్– తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా మిగతా2లో...

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్ పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)

అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

# రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజుల కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్య కార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

# కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 10:** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# గ్యాస్ సిలిండర్ల గురించి ప్రజలు అధైర్య పడొద్దు

**● తొర్రూరు తాసిల్దార్ గడీల శ్రీనివాస్ ● తొర్రూర్ పట్టణ కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదాంను తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 10:** తొర్రూరు ప్రాంత పరిధిలోని ప్రజలు గ్యాస్ సిలిండర్ల గురించి అధైర్య పడద్దని గ్యాస్ గోదాంలో అందరికీ సరిపడా స్టాకు ఉందని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాలో ఉన్న భారత్ గ్యాస్ గోదామును తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్యాస్ ఏజెన్సీ వారితో ఉన్న స్టాకు వివరాలు పంపిణీ చేసే ట్రాలీ ఆటోల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ సరిపడా గ్యాస్ సిలిండర్లు స్టాకు ఉన్నాయని తెలిపారు. గ్యాస్ కోసం లబ్ధిదారుడు బుక్ చేసుకున్న పది రోజులలో కచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ వారు ఇంటికి తీసుకువచ్చి ఇస్తారని అన్నారు. గ్యాస్ సిలిండర్ దొరకదేమో అనే అపోహలకు పోయి ముందస్తుగా గ్యాస్ కార్యాలయానికి వెళ్లి ఏజెన్సీ వారిని మీరు ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. గురువారం బుధవారం రెండు రోజులు ర్యాలీ ఆటోల ప్రాబ్లంతో కొంత పంపిణీ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని ప్రస్తుతం ఇతర ఆటోలను డ్రైవర్లను మాట్లాడి గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాప్యం లేకుండా బుక్ చేసుకున్న 8 రోజుల నుండి పది రోజుల వ్యవధిలో ఇంటి వరకు తీసుకొచ్చి పంపిణీ చేస్తారని అన్నారు. ఈ తనిఖీలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్ని వెంకటేష్, జిపిఓ విజయ్ కుమార్, భారత్ గ్యాస్ కార్యాలయ సిస్టం ఆపరేటర్ సునీల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకే తండాలో అమానుష ఘటన...







**●బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ●24 గంటల్లో నిందితుల అరెస్ట్‌కు కఠిన ఆదేశాలు..**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏకే తండాలో చోటుచేసుకున్న దారుణ ఘటన ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసింది. గుగులోతు పూల్య, రజితల కుమార్తె మహేశ్వరి నిన్న రాత్రి సామూహిక అత్యాచారానికి గురై అనంతరం హత్య చేయబడిన ఘటన స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం, ఆవేదన కలిగించింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే అత్యవసరంగా స్పందించి ఈరోజు ఉదయం ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మహేశ్వరి మృతదేహం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే, ఘటనపై పూర్తి వివరాలు అధికారుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం బాధితురాలి తల్లిదండ్రులు గుగులోతు పూల్య, రజితలను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మీకు న్యాయం జరిగే వరకు నేను మీ వెంటే ఉంటాను. ఈ ఘటనలో నిందితులెవ్వరైనా సరే కఠినంగా శిక్షించబడేలా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరగా, ఎమ్మెల్యే అక్కడికక్కడే స్పందించి వరంగల్ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఘటన తీవ్రతను వివరించి, వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులందరినీ అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఈ కేసులో ఎటువంటి ఆలస్యం సహించబోము. నిందితులు ఎంతటి వారైనా, ఎంత ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమే. ఏ పార్టీకి చెందిన వారైనా వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి అని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి కేసును అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులందరినీ చట్టపరంగా శిక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 24 గంటల్లోగా నిందితులందరినీ పట్టుకుని చట్టానికి లోను చేయాలి. ఇలాంటి అమానుష ఘటనలు గుర్తుకు వస్తేనే ఒళ్ళు గగుర్పొడిచేలా ఉండాలి. పోలీస్ చర్యలు కూడా అదే విధంగా కఠినంగా ఉండాలి" అని ఎమ్మెల్యే గట్టిగా హెచ్చరించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ ఘటనను కూడా అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనను హోంమంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి వెంటనే తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యేగా తన పూర్తి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. మహేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగే వరకు నేను వెన్నంటి ఉంటాను. నిందితులు తప్పించుకునే అవకాశం ఉండదు. వారికి కఠిన శిక్ష పడేలా చూస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే జోక్యంతో ఈ కేసులో వేగంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు..

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**● తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 10:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కొనుగోలు ప్రక్రియ తూకం విధానం రైతులకు అందుతున్న సౌకర్యాలు మద్దతు ధర అమలు వంటి అంశాలను నిరీక్షించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలు విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం మక్కలకు క్వింటాల్ కు రూ.2400 మద్దతు ధర అందిస్తుందని,14 శాతం తేమతో మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకువచ్చి వారం రోజుల్లో డబ్బులు పొందాలని కోరారు. కేంద్రానికి మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లు వెంట తీసుకురావాలని సూచించారు. కేంద్రం నుంచి మద్దతు లేకపోయినప్పటికీ, రైతులకు సరసమైన ధరలు అందేలా చూస్తూ,రూ. 2,500 కోట్ల విలువైన మొక్కజొన్నను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ నిరంతరం పనిచేస్తున్నారు. మార్కెట్ యార్డ్ లో పారదర్శకత వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా మళ్లీ ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి, సామ రామ్మూర్తి, విశ్వనాథ్,భాస్కర్ రెడ్డి,గోపాల్ నాయక్,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యతో గొడవపడి వ్యక్తి అదృశ్యం

**- ఉప్పల్ పోలీసుల దర్యాప్తు**

**- సెక్టార్-5 చిలకానగర్ ఎస్సై వినయ్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్ 10:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్టార్-5 చిలకానగర్ ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన సందగాటి తిరుపతయ్య (60) తన భార్య మల్లమ్మతో కలిసి గత మూడేళ్లుగా ఉప్పల్ బీరప్పగడ్డలో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన తిరుపతయ్య తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. **డబ్బుల విషయంలో గొడవ.. ఆపై అదృశ్యం:** గత నెల 28న ఉదయం డబ్బుల విషయంలో దంపతుల మధ్య గొడవ జరిగింది. అనంతరం మల్లమ్మ పనికి వెళ్లి, మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి వచ్చేసరికి భర్త కనిపించలేదు. బంధువుల ఇళ్లలోనూ, ఇతర



ప్రాంతాల్లోనూ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాధితురా లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్టార్-5 ఎస్సై వినయ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. **ఆచూకీ తెలిస్తే తెలపండి:** ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే వెంటనే ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వినయ్ కోరారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**● టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి**

**తొలి అక్షరం రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్10:** అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ఒక వరప్రసాదమని తెలంగాణ రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. కడ్తల్ మండల పరిధిలోని ఓంపుగూడ గ్రామానికి చెందిన పోతుగంటి అండాలుకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును



ఆయన శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి తక్షణ ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయంతో తమ కుటుంబానికి ఆర్థిక భరోసా లభించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మరియు చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి,మురళి గౌడ్, మహేశ్వరం డివిజన్ నర్సింహా, జంగయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వెంకటాపురం సేవా ట్రస్ట్ 8వ వార్షికోత్సవం

**● విద్యార్థులకు చికెన్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన విందు**

**● వెంకటపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 10:** మండలంలోని వెంకటాపురం గ్రామంలో సేవా కార్యక్రమాలకు మారుపేరుగా నిలిచిన వెంకటాపురం సేవా ట్రస్ట్ ఎనిమిది వసంతాలు పూర్తి చేసుకుంది. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పిల్లలకు ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేశారు. ట్రస్ట్ 8వ వార్షికోత్సవం సందర్భంగా దాతల సహకారంతో వెంకటాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు సన్నబియ్యం, చికెన్ మరియు అరటిపండ్లతో కూడిన పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా యాకన్న గౌడ్ మాట్లాడుతూ.. గత ఎనిమిది ఏళ్లుగా గ్రామస్తుల, దాతల ప్రోత్సాహంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాసరోజు హృతిక్ శర్మ, రావుల సంధ్యతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హారిక, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు మనోహర, కవిత, భవ్య, సహాయకులు సత్యమ్మ, జానకి, రామా, ఉప్పమ్మ, పద్మ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలి: అఖిలపక్ష పార్టీలు

**రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని అఖిలపక్షాల సమావేశం**

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** గతంలో రద్దయిన రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలని నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మండల అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కాంగ్రెస్,సిపిఎం,బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగళాలో అఖిలపక్ష పార్టీల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మండలారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం మాట్లాడుతూ సుమారుగా 50 సంవత్సరాలు కొనసాగిన రామన్నపేట నియోజకవర్గం 2009 వ సంవత్సరంలో రద్దు చేయడంతో 20 సంవత్సరాలు వెనక్కి పోవడం జరిగిందని మండల కేంద్రమైన రామన్నపేటలో డివిజనల్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు అన్ని కూడా అందుబాటులో ఉన్నాయని నియోజకవర్గ కావడానికి ఉన్న సదుపాయాలు ఇప్పటికే ఉన్నాయని అన్నారు. నియోజకవర్గాన్ని పునరుద్ధరించడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈ పోరాటంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. మరో మహా పోరాటానికి గ్రామాల



ప్రజలు సన్నద్ధం కావాలని త్వరలో పోరాట కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కన్నెకంటి వెంకటేశ్వర చారి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, టిఆర్ఎస్ మండల బత్తుల వెంకటేశం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య,జినుకల ప్రభాకర్,సాల్వేరు అశోక్, కూరెళ్ళ నర్సింహా చారి, ఎండీ జమీరొద్దీన్, గోదాసు పృధ్వి, నోముల చిరంజీవి, బొడ్డు సురేందర్, తిరుగుడు మల్లికార్జున్, ఎండీ రెహాన్, కందుల హనుమంతు, బోయిని ఆనంద్, బొడ్డు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో పురుషోత్తం రెడ్డి సేవలు మరువలేనివి

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పలివాడ రామన్నపేట సాధన సమితి గౌరవ అధ్యక్షులు**




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** రామన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుల్లో పురుషోత్తం రెడ్డి ఒకరు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు గత సంవత్సరం నుంచి చేస్తూ వస్తున్నాం పురుషోత్తం రెడ్డి చరిత్రను తెలుసుకోవడం చాలా గొప్ప విషయమని పత్రికా ప్రకటనలో తెలిపినారు.. ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి యాదాద్రి జిల్లా అడ్డగూడూరు గ్రామంలో 1933 లో జన్మించారు మొదటిసారిగా అడ్డగూడూరు సర్పంచిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించినారు రెండుసార్లు శాసనసభ్యునిగా రెండుసార్లు శాసనమండలి సభ్యునిగా ఎన్నికైనారు డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏఐసీసీ చైర్మన్గా తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి మండలి చైర్మన్గా పని చేసినారు 1947లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు హైదరాబాద్ రాష్ట్ర విమోచన ఉద్యమంలో నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసినారు 1957 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్లో స్నేహపూరిత వాతావరణ కొరకు మంచి సందేశం పేరిట యాత్ర నిర్వహించినారు 1969 లో ఎమ్మెల్సీగా ఎన్నికైనారు 1969 నుంచి 1972 వరకు రామన్నపేట నియోజకవర్గానికి చెందిన ఇతను చిన్ననిటి వనరుల శాఖ మంత్రిగా పని చేసినారు 1974 నుంచి 1977 వరకు ఆబ్కారి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు ఆ తర్వాత మోత్కూర్ సమితి ప్రెసిడెంట్ గా పని చేసినారు రాజకీయాల్లో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ ముందడుగు వేసినారు ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో లాబీయింగ్ తో రాష్ట్రంలో రాజకీయాలను సాచించినారు. రాజకీయాల్లో తనదైన శైలిలో తన ముద్ర వేసినారు ఆయన తెలంగాణ వారిగా ప్రత్యేక గుర్తింపు ఉన్నది. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి నేతనైన వ్యతిరేకించే వ్యక్తిగా ఆయనకు పేరుంది రెండుసార్లు శాసనసభ్యులుగా ఒకసారి ఎమ్మెల్సీగా పని చేసినారు ఎమ్మెల్సీగా ఉన్న కాలంలో 1973లో ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో ఓడరేవుల మంత్రిగా జలగం వెంగళరావు మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పని చేసినా సమయంలో రామన్నపేట నియోజకవర్గానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చినారు రామన్నపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ నియోజకవర్గానికి తీసుకువచ్చినారు రామన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిన వారిలో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ఒకరుగా ఉండడం చాలా గొప్ప విషయమని తెలిపినారు. నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో అనేక కార్యక్రమాలు చేసి నియోజకవర్గాన్ని సాధిస్తామని తెలిపినారు

# ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తున్న సిపిఐ నాయకులు...

**● సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ...**




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** సిపిఐ ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామన్నపేట మండలం కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలపై అధ్యయనం చేశామని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని, అరులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి ఇవ్వాలని, రైతు భరోసాను సకాలంలో వేసి రైతులకు పెట్టుబడి సాయం చేయాలని కోరారు.. ఈ సందర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని సిపిఐ ప్రతిపక్ష పాత్ర అసెంబ్లీలో ఘనంగా పోషిస్తున్నదని వారు అభినందించారని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య, ఎర్ర బిక్షపతి, కళ్ళెం యాదగిరి, రచ్చదయాకర్,తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన దోర్నాల రాములు అకాల మృతిచెందగా ఆయనకు నలుగురు కూతుర్లు ఉండగా పెద్ద కూతురు రమాదేవి తండ్రికి తలకొరివి పెట్టి పలువురిని కంటతడి పెట్టించింది, రెండవ కూతురు రజిని మూడవ కూతురు విజయ, నాలుగవ కూతురు కల్పన మొత్తం నలుగురు కూతుర్లు తండ్రి మరణంతో తనయురాలు తలకొరివి పెడుతుంటే గ్రామస్తులు కంటతడి పెట్టారు, కంటే కూతుర్నే కనాలి రా అన్న విధంగా పలువురిని ఆలోచింపజేశారు ఏది ఏమైనా కూతురు తల కొరివి పెట్టడం ఒక విశేషం ఈ యొక్క దహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# రాత్రి పడకముందే ఇసుక దోపిడీ దండయాత్ర!

**నర్సింహులపేటలో మాఫియా మజిలీ బహిరంగం!**
**ఎమ్మార్వో మాటలకే పరిమితమా నియమాలు? నేలమీద అక్రమాలే రాజ్యం!**
**పది గంటలకే ట్రాక్టర్ల తాకిడి...**
**ఊరంతా నిద్రలేని నరకయాతన!**
**ఒక్క ట్రాక్టర్‌కు 10,000.. రోజుకు లక్షల్లో గోప్యంగా డబ్బు మార్పిడి!**
**మాఫియాకు పెద్దల అండ? అధికార యంత్రాంగంపై అనుమానాల మబ్బు!**
**ఇంకెంతకాలం ఈ దోపిడీ?"**
**అంటూ ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు!**

**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 10:** నర్సింహులపేట మండల కేంద్రం ఇప్పుడు ఇసుక మాఫియా దోపిడీకి కేంద్రమైందా అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా మార్మోగుతున్నాయి. గతంలో ఎమ్మార్వో స్వయంగా ప్రెస్‌మీట్ పెట్టి "అనుమతి ఉంటేనే ఇసుక తవ్వకాలు" అని స్పష్టంగా హెచ్చరించినప్పటికీ, ప్రస్తుతం అదే మండలంలో బహిరంగంగా అక్రమ తవ్వకాలు కొనసాగడం అధికార వ్యవస్థపై అనుమానాలను పెంచుతోంది. సాయంత్రం వేళకే ట్రాక్టర్ల రాకపోకలు ప్రారంభమై, రాత్రి మొత్తం జాతరలా మారుతున్న దృశ్యాలు గ్రామస్థులను కలవరపెడుతున్నాయి. ట్రాక్టర్ల గర్జనతో రాత్రంతా నిద్రలేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ప్రమాదాలకు కూడా ఇది కారణమవుతోందని ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రతి ట్రాక్టర్‌పై 10,000 వరకు వసూలు చేస్తున్నట్టు వినిపిస్తున్న వార్తలు సంచలనంగా మారాయి. రోజుకు డజన్ల సంఖ్యలో ట్రాక్టర్లు తిరుగుతున్న నేపథ్యంలో లక్షల్లో అక్రమ డబ్బు చేతులు మారుతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ డబ్బు ఎవరికి వెళ్తోంది? ఎవరికి ముడుతోంది? అన్న ప్రశ్నలకు సమాధానాలు దొరకక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాగులు ఖాళీ అవుతూ, ఖనిజ సంపద నిర్లక్ష్యంగా దోపిడీకి గురవుతుండగా "దున్నే వాడిదే భూమి" అన్నట్టు మాఫియా వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రభావశీలుల అండ ఉందా? అధికార పార్టీ ఒత్తిడి ఉందా? అనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి. మండల స్థాయి అధికారులు పరిస్థితిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతుండగా, జిల్లా అధికారులు, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టమవుతుండగా, మాఫియాకు మాత్రం లాభాల వర్షం కురుస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ముందస్తు సమాచారం ఆధారంగా ఈ అక్రమ దందా కొనసాగుతోందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఖనిజ సంపదను కాపాడాలని, ఇసుక దోపిడీని తక్షణమే అరికట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# మోయలేని ఫీజుల భారం: ఆగని ప్రైవేటు దోపిడీ: చోద్యం చూస్తున్న ప్రభుత్వం...



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** విద్య పేదలకు అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యా రంగంలో పెద్ద మార్పులు కనిపించడం లేదు. స్కూల్ నుండి కాలేజీ వరకు ఫీజులు భారీగా పెరగడంతో పేద కుటుంబాలు తమ పిల్లలకు చదువు అందించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాటిపై సరైన నియంత్రణ లేదు. చిన్న తరగతులకే లక్షల రూపాయల ఫీజులు ఉండగా, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యకు సంవత్సరానికి లక్షల్లో ఖర్చవుతోంది. దీంతో పేద విద్యార్థులు చదువు నుంచి దూరమవుతున్నారు. ఫీజులు తగ్గించాలని తల్లిదండ్రులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కమిటీలు ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రిస్తామని చెప్పినా, అమలు పూర్తిగా జరగలేదు. తాజాగా కూడా ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై హామీలు ఇచ్చినా ఇంకా స్పష్టమైన చర్యలు తీసుకోలేదు. కొత్త విద్యా సంవత్సరం దగ్గరపడుతున్నప్పటికీ ఫీజుల సమస్య అలాగే కొనసాగుతోంది. పేదలకు అందుబాటులో ఉండేలా విద్యను తక్కువ ఖర్చుతో లేదా ఉచితంగా అందించాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించి చట్టాలు ఉన్నా, అమలుకు నోచుకోవడం లేదు. విద్య అందితే ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక తరం మారుతుంది. అందుకే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని పేద విద్యార్థులకు విద్య అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# న్యాయం దక్కే వరకు సమ్మె విరమించం

**ఆర్టిజన్లు సమస్యను ఐ**
**పరిష్కరించాలని డిమాండ్**
**ప్రభుత్వం మాపై**
**మొండివైఖరి వీడనాడాలి**
**షాద్ నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట 3వ రోజుకు చేరుకున్న ధర్నా**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 10:** ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలంటూ షాద్‌నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు తమ డిమాండ్లపై గళమెత్తారు. డివిజన్ జేఏసీ నాయకులు ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నప్పటికీ తగిన గౌరవం, భద్రత, వేతనాలు లభించడం లేదు. మా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ కార్మికులపై మొండివైఖరి వీడనాడాలని పేర్కొన్నారు. తమకు దక్కాల్సిన హక్కులను కాల రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థల్లో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని కార్మికులు కోరారు. అలాగే 2016కు ముందు అర్హతలతో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, 2026 పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమకు దక్కాల్సిన న్యాయం దక్కే వరకు సమ్మెను విరమించబోమని కార్మికులు తేల్చి చెప్పారుసమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల సహకారం మరువలేనిది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కు అందజేత

**● బొడ్డుపల్లి లింగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** బోగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు అయినటువంటి చలమల్ల శ్రీనివాస్ రెడ్డి , కూనూరు సుస్మిత,చిరబోయిన శిల్ప, మేడి అరవింద్ తండ్రి నరసింహ, కూనూరు రామచంద్రం కు చెక్కులను పంపిణీ చేసినరు. కాంగ్రెస్ పార్టీ జిల్లాసీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులుబొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేయడం జరిగినది ఎమ్మెల్యే వేముల వీరేశం సేవలు మరువలేనివి అని తెలిపినారుఈ కార్యక్రమంలోగ్రామశాఖ అధ్యక్షుడు మద్దేపురి ఐలయ్య ,మాజీ సర్పంచ్ గంపల రామచంద్ర రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందగట్ల రాహుల్ ,వార్డ్ నెంబర్లు కనుకు మల్లేష్, గోగు సురేష్ ,చిరబోయిన శిల్ప నవీన్ , ,జెల్లా దత్తాద్రి , గుంతకంట్ల గోవర్ధన్ రెడ్డి, గోగు కిష్టయ్య ,కందగట్ల ఆదినారాయణ, గోగు లింగయ్య , ఎండి. ఇమామ్ సాబ్ వనం కిష్టయ్య. అవనగంటి ధనుంజయ్య,రాపోలు అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది

# రేగుల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సన్న వడ్లకు 500 బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి: మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు**

**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 10:** కొడకండ్ల మండలం రేగుల గ్రామపంచాయతీ పరిధిలో నేడు ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ముఖ్యంగా సన్న రకం వడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు ₹500 బోనస్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని రేగుల మరియు రేగుల తండా గ్రామపంచాయతీ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగుల సర్పంచ్ కొమురయ్య మరియు రేగుల తండా సర్పంచ్ వినోద మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బొమ్మెర బోయిన శివ కుమార్, నల్లల సురేఖ, ఉప సర్పంచ్ లు, వివిధ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మహిళ సంఘాల సభ్యులుమరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మలిదశ ఉద్యమకారులను గుర్తించాలి

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు సిరిపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి... వారి కుటుంబానికి భరోసానివ్వాలి..-రాపోలు నరసింహ తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శితెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, జైలు జీవితం గడిపి, అనంతరం సిరిపురం గ్రామానికి ఉప సర్పంచిగా సేవలందించిన దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం తీవ్ర విషాదకరమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ అన్నారు..... కేవలం 39 సంవత్సరాల వయసులోనే ఆయన మన మధ్య లేకపోవడం సమాజానికి, సిరిపురం గ్రామానికి తీరని లోటు.... ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభావం, ఉద్యమ సమయంలో చూపిన ధైర్యం యువతకు ఆదర్శం... ఇలాంటి వ్యక్తి కుటుంబం నేడు దిక్కుతోచని స్థితిలో ఉండడం మనందరినీ కలచివేస్తోంది....ప్రభుత్వం వెంటనే స్పందించి, శ్రవణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సామాజిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.... తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గౌరవిస్తూ, ఆయన కుటుంబానికి తగిన సహాయం అందించాలి.... ఇది కేవలం ఒక కుటుంబాన్ని ఆదుకోవడమే కాకుండా, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిలబడుతుందనే నమ్మకాన్ని బలపరుస్తుంది.... ఈ విషయంలో ప్రభుత్వం పెద్ద మనసుతో ముందుకు వచ్చి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము...

## రైతులు దళారీలను ఆశ్రయించొద్దు

- నర్సింహులపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
- తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 10:** ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న విక్రయించేందుకు దళారీలను ఆశ్రయించొద్దని మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.దళారులకు విక్రయించి రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కొనుగోళ్ల కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రూ.2,400 మద్దతు ధర చెల్లిస్తుందన్నా రు.మొక్కజొన్న పండించిన రైతులు కొనుగోళ్ల కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ చైర్మన్ బట్టు నాయక్ సూచించారు. కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, సొసైటీ చైర్మన్ రామ గౌడ్ వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఎమ్మార్వో రమేష్ బాబు,సర్పంచ్ పెద్దమామూల యాకయ్య, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బాబురావు ,ఉప సర్పంచ్ యాకయ్యా, దేవస్థాన చైర్మన్ విజయ్ పాల్ రెడ్డి,యాకుబ్ రెడ్డి ,అలవాల నవీన్, కర్ణాకర్ రెడ్డి, శివ, సురేష్ తదితరులు లోపాల్గొన్నారు.

## మండల ప్రజలకు వడగాలుల హెచ్చరిక.... ఆ 10 రోజులు తస్మాత్ జాగ్రత్త...

**- ఏప్రిల్ 12వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందన్న వాతావరణ నిపుణులు: టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం,నెక్కొండ మండల ప్రజలకు ఏప్రిల్ 12 నుంచి 22 వరకు తీవ్రమైన వడగాలులు వీస్తాయని.. ఉష్ణోగ్రత 40లీజ ఉంటుందని హెచ్చరిక...తూర్పు, ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44లీజ దాటే అవకాశం ఉందంటున్న నిపుణులు.హైదరాబాద్‌లో 10 రోజుల వరకు ఉష్ణోగ్రతలు 40-41లీజ వరకు నమోదవుతుందన్న వాతావరణ శాఖ.తగినంత నీళ్లు తాగి హైడ్రేటెడ్‌గా ఉండాలని, మధ్యాహ్న ప్రయాణాలు మానుకోవాల్సిందిగా సూచనలు. చేయడం జరిగింది.


## మాజీ ఎంపీపీ పరామర్శించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన నార్కెట్ పల్లి మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి అయిన లిపబ్బతిరెడ్డి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

## నూతన గ్రామపంచాయతీ చెరువు ముందు తండాలో ఈజీఎస్ పనులు ప్రారంభం

**- చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోత్ మంగమ్మ -శ్రీనువాస్**



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం 100 రోజుల పని నూతన గ్రామపంచాయతీలో ఈజీఎస్ పని ప్రారంబించడం జరిగింది. ఇందులో భాగంగా చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ-శ్రీనువాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్ , టి ఏ బుచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కొయ్యడ సంతోష్, మూడు జానీ తదితరులు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాసు బండ బరువెక్కబట్టే..



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 10:** పెట్రోల్ డీజిల్ మండబట్టే..పప్పులు ఉప్పులు కొండెక్కి కూసోబట్టే..ఇట్ల అన్నీ పిరమైతేకూలీతో కడుపులు నింపుకునేబక్క పాణాలుబతుకుడెట్ల..సంసారం సాగించేదెట్ల?ఎక్కడో ఎడారిలో యుద్ధం జరుగుతుంటే మా ఇంట్ల గ్యాసు బందవుడేంది.. మా జేబులకు చిల్లులు పడుడేంది.. అక్కడెక్కడో బాంబులు పడితే మా ఇల్లులు కూలుడేంది.. మా పాణాలు గాలిలో దీపాలవ్వుడేంది..ఆధిపత్యం ప్రదర్శించడానికో ఆయుధాలు అమ్ముకోడానికో భూమిలోని నూనెను అక్రమంగా సొంతం చేసుకోడానికో అక్కరలేని కొట్లాటలతో అనవసరపు యుద్ధాలతో శ్రమజీవులను సగటు మనుష్యులను అందకారంలోకి నెట్టేసి అందమైన బతుకులను బుగ్గిచేసే ఈ దుర్మార్గపు ఎత్తుగడలు ఈ స్వార్థపు ఆలోచనలు ఏ సమాజాన్ని ఉద్ధరించడానికో?ఏ జాతిని బాగుచేయడానికో.. బతుకు బండిని లాగడానికి కన్నోళ్ళను కట్టుకున్నోళ్ళను ఉన్న ఊర్లను వదిలి ఎక్కడో దూర దేశాల్లో ఎడారి ఒంటెల్లా కష్టపడుతున్నోళ్ళు ఈ యుద్ధం వల్ల కొలువులకు ఎసరొచ్చి ఉట్టి చేతుల్తో ఇంటి బాట పడితే ఊహల్లో కట్టుకున్న ఆశల సౌదాలు కూలుతుంటే అప్పుల ఊబిల్లో పూర్తిగా మునిగిపోయికుటుంబాలు చిన్నాభిన్నం అవుతుంటే బాధ్యత ఎవరు తీసుకోవాలి? యుద్ధం మొదలు పెట్టినోళ్ళ లేక ఆ యుద్ధాన్ని సమర్ధించేటోళ్ళ? యుద్ధాలు ఏం చేస్తాయో చరిత్ర చెబుతుంది కదా.. ప్రపంచాన్నే వణికిస్తున్న ఈ యుద్ధం ఆగేదెప్పుడు??? ఊరును వల్లకాడు చేస్తున్న ఈ యుద్ధం ఆగేదెన్నడు?పాలు గారే పసి మొగ్గ.. ఇప్పుడిప్పుడే జీవించే ప్రయత్నం చేస్తున్న యుక్తవయస్సు..జీవిత సారమంతా తెలిసిన పండు ముసలి.. అందర్నీ అస్తమయం చేస్తున్న ఈ యుద్ధం ఆగేదెన్నడు? జీవించే హక్కును మిస్సైల్లు,బాంబులతో కాలరాస్తున్న ఈ యుద్ధం ఆగేదెన్నడు? - డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ

## రంగాపురంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 10:** మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు: సురేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు: దూదిమెట్ల యాకేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు,స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు, మండల పార్టీ నాయకులు, ఐకెపి సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కందికట్ల పూలమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ చౌహాన్

- నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా నాయక్.



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పత్తిపాక నుండి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందిన పత్తిపాక గ్రామానికి చెందిన కందికట్ల పూలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేసిన పత్తిపాక గ్రామ సర్పంచ్ లావుడ్య సామ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉసిల్లపాటి రాజు, మాజీ అధ్యక్షుడు పసూనూటిలక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు లావుడియా తరుణ్ నాయక్, బోడ రజిత లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు బొల్లెబొయిన రమ సురేష్, లావుడ్య సావిత్రి రమేష్, ఈదూనూరి రజిత రాములు, ముఖ్య నాయకులు దొమ్మటి వెంకటనారాయణ, ఈదూనూరి రఘుపతి, అక్కినపల్లి సుమన్ మరియు లావుడ్యా నవీన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.


## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రం సొసైటీ ఆవరణలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కలు(మొక్క జొన్నలు ) కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు కనీస మద్దతు ధర క్వింటాల్ రూ“2400 అందిస్తున్నామని. గతంలో కూడా ఉచిత విద్యుత్ తో రైతులకు ఎంతో మేలు జరిగిందని ఇప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలకు తీసుకెళ్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వేముల సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్య రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు బండి హరీష్,సర్పంచులు గూడా మహేందర్, మైధా రాకేష్, భూక్యా హనుమ నాయక్, భాస్కర్,మాజీ సర్పంచ్ హంస విజయరామ రాజు, మండల నాయకులు మహేందర్ రెడ్డి, మచ్చిక రాంబాబు, చాపలా మధుకర్,మేండే విజేందర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సామాగ్రి పంపిణీ

- ఐబీఎం సాఫ్ట్‌వేర్ సంస్థ చేయూత




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 10:** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఐబీఎం సాఫ్ట్‌వేర్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించారు. షాద్‌నగర్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆ సంస్థ ప్రతినిధులు శు క్రవారం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ కుంట బడి, జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు పెద్ద ఎలికిచెర్ల, కిషన్ నగర్ పాఠశాలల్లో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఐబీఎం అసోసియేట్ పార్ట్నర్ అనిల్ శ్రీరామ్, వికాస్ కృష్ణ ప్రాజెక్ట్ ప్రతినిధులు హాజరై విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో ఈ సహకారం అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు తోడ్పాటునందించిన ఐబీఎం సంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాలికుంటు వ్యాధి రాకుండా ఆవులకు,ఎద్దుల,టీకాలు

- పిట్ట కాల్ బోర్డు తండా సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిట్ట కాల బోడు తండా. గ్రామంలో ఆవులు, ఎద్దులు, బర్రెలు,ఆరు నెలల దూడలను పాడి పశువులకు వ్యాధి రాకుండా టీకాలు వేయించడం జరిగింది. గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్ పంచాయతీ కార్యదర్శి సాంబరాజు, బాదావత్ నెహ్రూ పశువైద్య అధికారి గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాని పూలమాల వేసి నివాళు లర్పించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా వర్ధనపేట మండలం చంద్రు తండ గ్రామపంచాయతీ పరిధిలో వార్డ్ మెంబర్ వీరస్వామి తల్లి అయిన ప్రేమ్లి ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను & చంద్రు తండ గ్రామ సర్పంచ్ భూక్యా నీల - రవి నాయక్ మరియు మూడు జాన్య ,జరుపుల నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో ఘనంగా ఆయుష్ డే

**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 10:** పెద్ద ముప్పారం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శుక్రవారం ఆయుష్ డే వేడుకలు జరిగాయి డిపార్ట్మెంట్ ఆఫ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ ధ్యానంపై శిక్షణ ఇచ్చారు.వైద్య ధికారిడాక్టర్ డి. విజయేందర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు



# రైతు సంక్షేమమే ధ్యేయం: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నాం: ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 10:** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు పేర్కొన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం కొడకండ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె ప్రారంభించారు. మండలంలో గిర్నీ తండా, మొండ్రాయి, పోలకొండ, రామవరం, పాకాల, కొడకండ్ల, నర్సింగాపురం, రంగాపురం, మరియు రేగుల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాకు ₹500 బోనస్ అందిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ రైతులు కేంద్రాలకు నాణ్యమైన, ఎండిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, టౌన్ ప్రెసిడెంట్ మసురం రవీందర్ పాల్గొన్నారు అలాగే ఏఎంసీ డైరెక్టర్లు నా రెడ్డి వెంకట్ రెడ్డి, వలబోజు రమేష్, నామాల ఈదయ్య, బత్తుల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమేట్ల యుకేష్, మసురం మనోహర్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్ పేటలో చలివేంద్రాన్ని ప్రారంభించిన అమీన్ పేట సర్పంచ్ డెక్క ఎల్లయ్య



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అమీన్ పేట గ్రామంలోని బస్టాండ్ ఏరియాలో సర్పంచ్ డెక్క ఎల్లయ్య చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ, వేసవి కాలం దృష్ట్యా స్థానిక అమీన్ పేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిలుపూరి దయాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు సభ్యులు షేక్ లాలు, నకిరకంటి అరుణ, గై స్వప్న, పసులాది అశోక్, జంగా కృష్ణవేణి, సలుగు సుప్రియ, డెక్క భాస్కర్ తో పాటు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ అంతర్గత రాజకీయాలకు దివ్యాంగులే బలివేడుకా?

**● 40 రోజుల్లో ఇస్తామన్న ఉప పరికరాలు.. 14 నెలలు గడిచినా ఎందుకు పంపిణీ లేదు? ● బీజేపీ నేతల హామీలు గాలిలోనే... దివ్యాంగులకు ఉప పరికరాలు ఎక్కడ? ● ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 10:** దివ్యాంగులకు ఉప పరికరాల పంపిణీ విషయంలో చోటుచేసుకున్న జాప్యం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. “40 రోజుల్లో అందిస్తాం” అన్న బిజెపి నాయకుల హామీడ 14 నెలలు గడిచినా అమలుకాలేదనే రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి మండిపడ్డారు. **ఎలా మొదలైంది ఈ ప్రక్రియ?** కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే అలింకో సంస్థ సహకారంతో, షాద్ నగర్ పట్టణంలోని సాయిరాజా కన్వెన్షన్ హాల్లో జూన్ 10 2025 లో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 150 మందికి పైగా అర్హులైన దివ్యాంగుల వివరాలను సేకరించి, ఆన్లైన్‌లో నమోదు చేశారు.ఆ కార్యక్రమానికి స్థానిక ,రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు హాజరై...అర్హులైన ప్రతి దివ్యాంగుడికి 40 రోజుల్లో ఉప పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. **40 రోజుల్లో ఇస్తామన్న ఉప పరికరాలు... 14 నెలలు గడిచినా ఎందుకు పంపిణీ లేదు?** అయితే వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది.దాదాపు 14 నెలలు గడిచినా ఇప్పటికీ ఉప పరికరాల పంపిణీ జరగకపోవడం పట్లవికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆనాడు ఇచ్చిన హామీలు మాటల్లోనే మిగిలిపోయాయి.మా హక్కులు నాయకుల అంతర్గత విభేదాల్లో చిక్కుకున్నాయా? అని ప్రశ్నించారు. **ఇతర నియోజకవర్గాల్లో ఎలా సాధ్యం** జడ్చర్ల, మహబూబ్నగర్ నియోజకవర్గాల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అక్కడ ఆన్లైన్ దరఖాస్తుల తర్వాత కేవలం 40 రోజుల్లోనే దాదాపు 800 మందికి పైగా ఉప పరికరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో జరిగిందని గుర్తుచేశారు. **ఇక్కడ ఎందుకు సాధ్యం కావడం లేదు.?** స్థానిక నాయకుల మధ్య సమన్వయం లోపం, పేరుప్రఖ్యాతల కోసం రాజకీయ పోటీలు దివ్యాంగుల సంక్షేమంపై ప్రభావం చూపుతున్నాయని తెలుస్తోంది.ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల అర్హులైన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి వెంటనే ఉప పరికరాల పంపిణీ చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది. లేనిపక్షంలో తమ హక్కుల కోసం బహిరంగంగా ధర్నా చేపడతామని హెచ్చరించింది.దివ్యాంగుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమండనాయకత్వ లోపం వల్ల ఆలస్యమవుతుందా? లేక రాజకీయ లెక్కల మధ్య అసలు లక్ష్యం మరిచిపోయిందా? జవాబు కోసండ దివ్యాంగులు ఇంకా ఎదురుచూస్తున్నారు.

# రేగుల తండా గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేసిన సాయి ప్రసన్న చారి



**తొలి అక్షరం / కొడకండ్ల ఏప్రిల్ 10:** కొడకండ్ల మండల పరిధిలోని రేగుల తండా గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన లింగంపల్లి నరసింహ గారికి స్వాగతం చెప్తూ శుభాకాంక్షలు తెలియజేసిన కొడకండ్ల మండలం తొలి అక్షరం రిపోర్టర్ సాయి ప్రసన్న చారి. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసన్న చారి మాట్లాడుతూ.. నూతన కార్యదర్శి నరసింహ గారి నేతృత్వంలో రేగుల తండా గ్రామం మరిన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. గ్రామంలోని మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన తనదైన ముద్ర వేయాలని కోరారు. అనంతరం నరసింహ గారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో రేగుల తండా గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే





**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 10:** నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గాంధీ రెడ్డి సత్యమ్మ గారి కుమార్తె శ్రావణి ఉదయ్ రెడ్డిలను రామన్నగూడెం స్వగ్రామంలో ఆశీర్వదిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ రేగళ్ల సతీష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రాధిక రమేష్, నరసయ్య ఉప సర్పంచ్ జోగి ఉమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# దళిత రత్న అవార్డు గ్రహీత సోమరపు శ్రీకాంత్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 10:** సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తూ ‘దళిత రత్న‘ పురస్కారాన్ని అందుకున్న సోమరపు శ్రీకాంత్ని టి.పి.సి.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీల్, ఏడు నూతల గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకన్న, నూతనకంటి నాగరాజు, పొడిచేటి వెంకన్న, ఎండి వహీద్, ప్రముఖులు పాల్గొని శ్రీకాంత్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

# పాము కాటుకైనా... ప్రజల పట్ల బాధ్యత తగ్గదు! బాధితుడికి అండగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**● వ్యవసాయ పనుల్లో ప్రమాదం... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు**

**● బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే.. మెరుగైన వైద్యం అందించాలని సూచనలు**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 10:** మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు మంద జగన్ రెడ్డి వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సమయంలో అనుకోకుండా పాము కాటుకు గురయ్యాడు. ఈ ఘటన గ్రామంలో కలకలం రేపగా, కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై అతడిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తూ పర్యవేక్షిస్తున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. జగన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. బాధితుడికి ధైర్యం చెప్పి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కష్టపడి పనిచేస్తూ ఇలాంటి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులకు భద్రతా చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. పాము కాటుకు గురైన వారికి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి” అని పేర్కొన్నారు. అలాగే, బాధితుడి పూర్తి ఆరోగ్యం కోసం తాను అన్ని విధాలుగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. రైతులు పొలాల్లో పని చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఫరూఖ్ నగర్‌లో టీచర్స్ ప్రీమియర్ లీగ్ ఘన విజయం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 10:** ఫరూఖ్ నగర్ మండలంలో నిర్వహించిన టీచర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్1 విజయవంతంగా ముగిసింది. మండల విద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు సాగిన ఈ క్రీడా ఉత్సవం ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా నిర్వహించిన క్యారమ్స్ పోటీల్లో ఎస్. శ్రావణి (కేజీబీవీ ఫరూఖ్ నగర్) ప్రథమ స్థానాన్ని, సక్కుబాయి (యూపీఎస్ ఎలికట్ట) ద్వితీయ స్థానాన్ని సాధించారు. అలాగే చెస్ పోటీల్లో డి. జీవిత (పీఎస్ శేరిగూడ) విజేతగా నిలిచగా, సి. చంద్రభాను (పీఎస్ వి.టి కాలనీ) రన్నరప్‌గా నిలిచారు.లింగారెడ్డి గూడ క్రీడామైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలంలోని ఐదు స్కూల్ కాంప్లెక్స్‌ల



ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ లీగ్‌లో ఫైనల్ మ్యాచ్ రైడర్స్ చీతాస్ మరియు మాన్స్టర్ వైబ్స్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగింది. చివరికి రైడర్స్ చీతాస్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది.విజేత జట్టు కెప్టెన్ ఖాజా మొయినుద్దీన్, వైస్ కెప్టెన్ రవితేజ ట్రోఫీని అందుకోగా, రన్నర్స్‌గా నిలిచిన మాన్స్టర్ వైబ్స్ జట్టు తరఫున కెప్టెన్ రాధాకృష్ణ, వైస్ కెప్టెన్ గణేష్ రెడ్డి ట్రోఫీని స్వీకరించారు.ఫైనల్ మ్యాచ్‌లో శివకుమార్ (ఎంజేపీ చటాన్‌పల్లి) ‘మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్’గా, శ్రీను (పీఈటీ, చటాన్‌పల్లి) ‘మ్యాన్ ఆఫ్ ది సిరీస్’గా ఎంపికయ్యారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను మెడల్స్, నగదు బహుమతులతో సత్కరించారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతుల వివాహ వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ప్రతినిధి, ఏప్రిల్10:** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,మల్లీశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఏనుమాముల ఇందిరమ్మ కాలనీలో అత్యంత వైభవంగా జరిగాయి.శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1 మాజీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం శివ పటేల్, నర్సింగోజు నరేంద్ర చారిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. **ఘనంగా కేక్ కటింగ్.. శుభాకాంక్షల వెల్లువ:** ఈ వేడుకలకు 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. **సేవా కార్యక్రమాలతో చాటుకున్న అభిమానం** కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఎమ్మెల్యే దంపతులపై ఉన్న అభిమానాన్ని సేవా దృక్పథంతో చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సుమారు వంద మందికి పైగా స్థానిక మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సౌరం సుభాష్, పులిచేరి రాధాకృష్ణ, పస్తం శంకర్, కడెం కుమార్, మచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, వరంగల్ భాషాభాయ్, జానీ, బండ్ల సురేందర్, ఏకాబ్రా చారి, తిరుపతి, పస్తం కల్నాయక్, యూత్ నాయకులు సౌరం టోనీ, పిట్ట సుధీర్ మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ధోనినే నా రోల్ మోడల్'..

**• ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్ కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు. అయితే తన ప్రతిభను గుర్తించిన లక్నో స్కౌట్స్, అతనికి ట్రయల్స్‌లో అవకాశం ఇచ్చారు. అక్కడ తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో మెప్పించిన ముకుల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన సత్తా చాటుతున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌తో ముకుల్ చౌదరి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. రిషభ్ పంత్ నేతృత్వంలోని లక్నో జట్టుకు ఇతను ఒక ప్రధాన అస్త్రంగా మారాడు. తన తండ్రి సరిహద్దులో దేశాన్ని రక్షిస్తే, తాను మైదానంలో పరుగుల వర్షం కురిపించి తండ్రి పేరు నిలబెడుతున్నానని ముకుల్ చెప్పిన మాటలు అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మరిన్ని మ్యాచుల్లో ముకుల్ ఇలాగే రాణించి భారత జట్టులోకి రావాలని ఆశిద్దాం.

# ఈజీగా కోల్‌కతా ప్లేఆఫ్స్ చేరే ఛాన్స్..



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రెండు బలమైన జట్లు అయిన కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్ వరుస ఓటములతో సతమతమవుతున్నాయి. కోల్‌కతా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో కేవలం ఒక పాయింట్‌తో తొమ్మిదో స్థానంలో ఉంది. జట్టు ప్రదర్శన అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, రాబోయే మ్యాచ్‌ల్లో పుంజుకుంటే అద్భుతాలు చేసే అవకాశం ఉంది. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన పోరులో కోల్‌కతా విజయం అంచు వరకు వెళ్లి బోల్తా పడింది. గెలిచే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను ముకుల్ చౌదరి అద్భుత ప్రదర్శనతో కేకేఆర్ చేతుల నుంచి లాగేసుకున్నాడు. ఈ మూడు వికెట్ల తేడాతో వచ్చిన ఓటమి ఆ జట్టు ప్లేఆఫ్ అవకాశాలను మరింత సంక్లిష్టంగా మార్చింది. ప్రస్తుతం కోల్ కతా జట్టు ఖాతాలో 10 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు ఆడాలి. కోల్ కతా ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలంటే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కనీసం 8 మ్యాచ్‌లలో ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది.



# తమ్ముడికి హ్యాండిచ్చిన సారా టెండూల్కర్..




భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ లక్నోలో సందడి చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్ కోసం ఆమె లక్నోకు వచ్చినట్లు తెలుస్తోంది. లక్నో ఎయిర్‌పోర్ట్‌లో సారా టెండూల్కర్‌ను చూసిన మీడియా ప్రతినిధులు.. ఎవరికి సపోర్ట్ చేస్తారంటూ ఆమెను ప్రశ్నించారు. గుజరాత్ టైటాన్స్ జట్టుకా..? లేక తన తమ్ముడు అర్జున్ టెండూల్కర్ ప్రాతినిథ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు మద్దతు తెలుపుతారా? అని ప్రశ్నించారు. సారా టెండూల్కర్ మాత్రం సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వారికి దూరంగా వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. తన ప్రియుడు శుభ్‌మన్ గిల్ కోసమే సారా టెండూల్కర్ లక్నోకు వచ్చిందని, గుజరాత్ టైటాన్స్‌కే మద్దతు తెలుపుతుందని కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు జట్టు అయిన లక్నో సూపర్ జెయింట్స్‌కు సపోర్ట్ చేసేందుకు అతను ఏమైనా తుది జట్టులో ఆడుతాడా? అని ప్రశ్నిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్‌కు మద్దతు తెలిపేందుకే సారా లక్నోకు వచ్చిందని, లేకుంటే తన తమ్ముడు ప్రాతినిథ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు మద్దతు తెలుపుతానని మీడియాకు తెలిపేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఏది ఏమైనా సొంత తమ్ముడికి సారా టెండూల్కర్ షాకిచ్చిందని, తమ్ముడు అర్జున్ టెండూల్కర్ కంటే ప్రియుడు శుభ్‌మన్ గిల్ ఎక్కువయ్యాడని కామెంట్ చేస్తున్నారు. సారా టెండూల్కర్, శుభ్‌మన్ గిల్ పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ తమ ప్రేమ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ వార్తలను కూడా ఖండించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన లక్నో ఆదివారం సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. శుక్రవారం సారా టెండూల్కర్ లక్నో ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో ఈ మ్యాచ్ కోసమే సారా వచ్చిందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆమె రాకపై ఎలాంటి క్లారిటీ లేదు. బహుషా అర్జున్ సతీమణి, తన మరదలుకు తోడుగా వచ్చి ఉంటుందని, అనవసర పుకార్లు పుట్టించవద్దని సచిన్ ఫ్యాన్స్ కోరుతున్నారు.

# ఆర్సీబీకి కొత్త రోల్ మోడల్ సత్తా వైభవ్ సూర్యవంశీ!

వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు. 2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.




# అరుంధతి చౌదరికి స్వర్ణం

భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్తి? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు



రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది. అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు.

# ప్రభాస్ లెజెండ్

## దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు



బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# కథనంలో కొత్తదనం

## డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ. 60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ. 1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి



(కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్ధం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది. హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన
జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

-------



# దళపతి విజయ్ చివరి సినిమాకు షాక్.. 'జన నాయగన్' సీన్స్ లీక్!

దళపతి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'కు భారీ షాక్ తగిలింది. ఈ సినిమాకు సంబంధించిన 5 నిమిషాల నిడివి గల ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయింది. టైటిల్ క్రెడిట్స్, విజయ్ ఇంట్రడక్షన్ సీన్‌తో కూడిన ఈ వీడియో వేగంగా వ్యాపిస్తుండటంతో చిత్రబృందం, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
ఈ వీడియో లీక్ కావడం వెనుక కుట్ర కోణం ఉందని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. దీన్ని ఎవరూ షేర్ చేయవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎడిట్ టేబుల్ నుంచే ఈ వీడియో బయటకు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంటనే రంగంలోకి దిగి, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి లీకైన వీడియోలను తొలగించే చర్యలు ప్రారంభించింది.వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9నే విడుదల కావాల్సి ఉండగా, కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) అభ్యంతరం తెలపడంతో వాయిదా పడింది. నెల రోజుల న్యాయపోరాటం తర్వాత, మేకర్స్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపారు. విజయ్ 'తమిళగ వెట్రి కళగం' (ుఎఖ) పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాకే ఈ చిత్రానికి సెన్సార్ క్లియరెన్స్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ మీనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది.

